WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231867, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

శుక్రవారం 27 సెప్టెంబర్ 2024

పేజీలు :8

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం

# నష్టం పూడ్చేదెవరు ?



## కొట్టుకొచ్చిన ఇసుక మేటలతో రైతుల పరేషాన్


## తొలగించాలంటే రూ. లక్షల్లో వ్యయం

## ప్రభుత్వం ఆదుకోవాలంటున్న అన్నదాతలు

**మహబూబాబాద్**

ఇటీవల వచ్చిన వరదలకు కొట్టుకొచ్చి పంట పొలాల్లో వేసిన ఇసుకమేటలతో రైతులు పరేషాన్ అవుతున్నారు. మేటల తొలగింపు వ్యయంతో కూడుకున్నది కావడంతో ఆ నష్టాన్ని ఎవరు పూడ్చాలి? అంటూ ఆందోళన చెందుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలో వరదలకు 16,547 మంది రైతులకు చెందిన 14,247 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారులు నిర్ధారించారు. పంటల వారీగా -మిగతా2లో

# ఆ శాఖలో అందరూ ఇన్‌చార్జీలే




## రెగ్యులర్ సిబ్బంది లేని లీగల్ మెట్రాలజీ కార్యాలయాలు

## ఐదేళ్లుగా భర్తీ కాని డిప్యూటీ కంట్రోలర్ ఆఫీసర్ పోస్టు

## నిరుపయోగంగా ఉంటున్న సర్కారు వాహనాలు

## అవినీతి ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైన డీఎల్ఎంవో

## పర్యవేక్షణ లేక ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వ్యాపారస్తులు

## తూనికలు, కొలతల్లో మోసపోతున్న వినియోగదారులు

**వరంగల్**

వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని లీగల్ మెట్రాలజీ (తూనికలు, కొలత లు) కార్యాలయాలు ఇన్‌చార్జీలమయమయ్యాయి. పాత వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు ప్ర ధాన కార్యాలయంగా వరంగల్‌లో ఉన్న రీజినల్ డిప్యూటీ కంట్రోలర్ పోస్టు సైతం ఐదేళ్లుగా ఇన్‌చార్జీలతోనే కొనసాగుతున్నది. అలాగే కొత్త జిల్లాల్లో కూడా చాలా వరకు రె గ్యులర్ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు లేకపోవడం విస్మయాని కి గురిచేస్తున్నది. దీంతో పర్యవేక్షణ కరువై వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, వినియోగదారులను మో సం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇన్‌చార్జిలుగా ఉన్న డిస్ట్రిక్ట్ లీగల్ మెట్రాలజీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం, వ్యాపారుల నుంచి మామూ ళ్లు స్వీకరిస్తూ దాడులు చేయకపోవడంతో వినియోగదారులు మోసపోతున్నారని వినియోగదారుల మండలి స భ్యులు ఆరోపిస్తున్నారు. మరోపక్క కార్యాలయంలో ఉన్న మూడు వాహనాలను అధికారులు వాడకపోవడం వల్ల అవి నిరూపయోగంగా మారుతున్నాయి. వరంగల్‌లో లీగల్ మెట్రాలజీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి మూడు -మిగతా2లో

# నష్టం పూడ్చేదెవరు ?

-మొదటి పేజి తరువాయి

నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 10 వేల చొప్పున పరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇదిలా ఉంటే వరదల వల్ల జిల్లాలో 15 వేల నుంచి 20 వేల ఎకరాల్లో వేసిన ఇసుక మేటలు, రాళ్లు తొలగించలేని పరిస్థితి నెలకొంది. ఒకవైపు వరదలకు పంటలు కొట్టుకుపోయి పెట్టిన పెట్టుబడి, కూలీల ఖర్చులన్నీ నేలపాలు కాగా, మేటలు తొలగించాలంటే మళ్లీ రూ. లక్షల్లో అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒకవేళ మేటలు తొలగించినా నేల స్వభావం మారి పంటలు పండుతాయో లేదోననే ఆందోళన వారిలో నెలకొంది. పంట నష్టాన్ని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని, మరి ఇసుక మేటలు తొలగించేందుకయ్యే ఖర్చులు ఎవరిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమకు ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**కూలిన ఇండ్ల పైసలు కొందరికేనా?**

నర్సింహులపేట, సెప్టెంబర్ 26 : ఇటీవల కురిసిన వర్షాలకు ఇండ్లు కూలిపోతే కొందరికే పైసలిస్తరా? అంటూ మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం జయపురం గ్రామంలోని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల భారీ వర్షాలు కురిసిన అనంతరం ఈ నెల 4న తహసీల్దార్ నాగరాజు, ఆర్ఐ అఖిల్ గ్రామంలోని జెట్టి యాకయ్య, మందుల యాకన్న ఇండ్లను పరిశీలించారు. తీరా నష్టపరిహారం జాబితాలో వారి పేర్లు లేకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా తమ దృష్టికి వచ్చిన ఇండ్లను పరిశీలించామని, గతంలో కూలిన వాటిని వారు చూపించారని, అందుకే అ ర్హత కలిగిన 17 ఇండ్లకు రూ. 16,500 చొప్పున రూ. 2,80,500 పరిహారం వచ్చిందన్నారు. పడమటిగూడెంలో 2, రామన్నగూడెంలో 2, జయపురంలో 4, బాసుతండా లో 4, వస్రంతండాలో 2, వంతడపల, జగ్గుతండా, బొజ్జన్నపేటల్లోఒక్కొక్కటి చొప్పునడబ్బులువచ్చినట్లు తెలిపారు.

# ఆ శాఖలో అందరూ ఇన్‌చార్జీలే..

-మొదటి పేజి తరువాయి

కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ఇం దులో పాత జిల్లాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్‌కు సంబంధించి రీజినల్ డిప్యూటీ కంట్రోలర్ కార్యాలయం వరంగల్‌లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం న ల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల అసిస్టెంట్ కంట్రోలర్ సిద్ధార్థకుమార్ ఇన్‌చార్జి డిప్యూటీ కంట్రోల్ ఆఫీసర్‌గా కొనసాగుతున్నారు. అయితే సదరు అధికారి మూడు రోజులు నల్లగొండ, మహబూబ్‌నగర్, మరో మూడు రోజులు వరంగల్‌లో ఉంటూ పాత మూడు ఉమ్మడి జిల్లాల బాధ్యతలు చూసుకుంటున్నారు. ఇక వరంగల్‌లోని అసిస్టెంట్ కంట్రోలర్‌గా ఉన్న రాజేశ్వర్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ కంట్రోలర్ అడ్మిన్‌గా ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఆయన ఎక్కువ శాతం హైదరాబాద్‌లోని హెడ్ ఆఫీసులోనే ఉం టూ ఇక్కడికి అప్పుడప్పుడు వస్తుంటారు. అత్యవసరమున్న ఫైళ్లను హైదరాబాద్‌కే తెప్పించుకునే పరిస్థితి నెలకొంది. అలాగే జిల్లా లీగల్ మెట్రాలజీ ఆఫీసర్‌గా ఉన్న ప్రవీణ్ గత నెలలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో సస్పెన్షన్‌కు గురయ్యారు. దీంతో ఇక్కడ జగిత్యాలకు చెందిన డీఎల్ఎంవో అజీజ్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు.

**ఉమ్మడి జిల్లాల్లోనూ ఇన్‌చార్జీలే..**

వరంగల్ల్‌లోని ప్రధాన కార్యాలయంతో పాటు మిగిలిన జిల్లాల్లో సైతం ఇన్‌చార్జీలే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం హనుమకొండకు జయశంకర్ భూపాలపల్లికి చెందిన డీఎల్ఎంవో శ్రీలక్ష్మి ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకున్నారు. ములుగుకు కూడా ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. జనగామ జిల్లాకు నల్లగొండకు చెందిన శ్రీనివాసరావు ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. మహబూబాబాద్ జిల్లాకు రెగ్యులర్ డీఎల్ఎంవోగా వినయ్‌కుమార్ ఉన్నప్పటికీ అతను ఖమ్మం ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు. మధిర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కొత్తగూడెం డీఎల్ఎంవో మనోహర్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు. ఇదే క్రమంలో కరీనంగర్, సిరిసిల్ల, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని పలు చోట్ల కూడా విధుల్లో ఇన్‌చార్జీలే ఉంటున్నారు. మూడు నెలలుగా వీరి పర్యవేక్షణ లేక పలు వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంక్‌ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

# హైడ్రా బాధితులకు అండగా గులాబీ దళం

**హైదరాబాద్ :** హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. బలిసినోడికి ఒక న్యాయం, పేదోళ్లకు మరొక న్యాయం అంటే ఊరుకునేది లేదన్నారు. దమ్ముంటే పర్మిషన్లు ఇచ్చినోళ్లు, బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని సవాల్ విసిరారు. ఆక్రమణలు, తప్పుడు పర్మిషన్లు ఇచ్చిందే కాంగ్రెసోళ్లు అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "మీ మంత్రులు, మీ అన్న ఇళ్లు కూల్చేసి సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీ నిరూపించుకోవాలి. హైడ్రా బాధితులకు బీఆర్ఎస్ న్యాయ పరంగా అండగా ఉంటుంది. బాధితులు తెలంగాణ భవన్ కు రావొచ్చు. మీ ఇబ్బందులు చెప్పొచ్చు. పార్టీ తరపున ఉన్న లీగల్ టీమ్ మీకోసం పోరాడుతుంది. హైడ్రా బాధితుల విషయంలో ప్రభుత్వానికి మానవీయ కోణం ఉండాలి" అని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం ప్రారంభించిన ఎస్టీపీలను బుధవారం కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన? హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరాన్ని పూర్తి మురుగునీటి రహిత నగరంగా మార్చే ప్రయత్నం చేశామని చెప్పుకొచ్చారు. ఇవాళ కూకట్‌పల్లి నియోజ కవర్గంలోని ఫతేనగర్ ఎస్టీపీని తమ పార్టీ బృందం సందర్శించిందని తెలిపారు. ఎస్టీపీల సందర్శనల్లో ఇది మొదటి అడుగు మాత్రమే అన్న ఆయన? మిగిలిన



ఎస్టీపీలను కూడా సందర్శిస్తామని ప్రకటించారు"వందశాతం మురుగు నీటిని శుద్ధి చేసిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని మ ప్రభుత్వ లక్ష్యంగా ఉండే. ఈ శుద్ధి చేసిన పూర్తి స్వచ్ఛమైన నీరు మూసీ నదిలోకి పోతుంది. హైదరాబాద్ నగరంలోని 94 శాతం స్వచ్ఛమైన నీరు మూసికి వెళ్తున్నప్పుడు మూసి నీటిని శుద్ధి చేయాల్సిన అవసరం ఏముంది..? వంద శాతం మురుగునీటి శుద్ధి జరిగిన తర్వాత మూసి ప్రాజెక్టు కోసం లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఏమున్నది.. ? ఈ ప్రాజెక్టుకు సంబంధించి మంత్రులు, ప్రభుత్వం రూ. 50 వేల కోట్లు, రూ. 70,000 కోట్లు, రూ. 1,50,000 కోట్లు అంటూ పూటకు ఒక మాట మాట్లాడుతున్నారు. అందుకే ఈ మూసీ నది ప్రక్షాళనపైన అనేక అవినీతి తాలూకు అనుమానాలు వస్తున్నాయి" అని కేటీఆర్ విమర్శలు చెప్పారు."హైదరాబాద్ నగరంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టలేం అని ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతున్నారు. అదే నిజమైతే మూసీ నది నుంచి తొలగించే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎట్లా ఇస్తామన్నారు..? మేము హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం భారీగా భూమిని సేకరించి సిద్ధంగా ఉంచితే అది రద్దు అంటూ పూటకో మాట మాట్లాడుతున్నారు. గతంలో మా ప్రభుత్వం చేసిన పనులనే మళ్లీ మళ్లీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి" అంటూ ప్రభుత్వానికి హితవు పలికారు. త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఒక కార్యచరణ ప్రకటిస్తామని కేటీఆర్ చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఎక్కడ పేదల ఇల్లు కూలకొట్టినా.. హైదరాబాద్ నగరంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొన్న హైడ్రా వాళ్ళు ఇల్లు కూలకొట్టినప్పుడు చిన్న పాప వేదశ్రీ మాట్లాడిన మాటలు ప్రతి ఒక్కరిని కదిలించాయని గుర్తు చేశారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాడాలి

**-పోరాటాల ద్వారానే మన హక్కులను సాధించుకోగలం**

**-డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్.**



**కేసముద్రం, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** తెలంగాణ వీరవనిత, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా లోకానికి స్ఫూర్తి అయిన చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా కేసముద్రం మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళు లు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో విసునూరు రామచంద్ర రెడ్డి, అయన గుండాలు చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన మహోత్తరమైన పోరాటాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొనీ వారి హక్కుల కోసం పోరాడాలని, భూమికోసం, భుక్తి కోసం, విముక్తికోసం సాగిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మది కీలక పాత్ర అని అలాంటి చాకలి ఐలమ్మ పోరాట చరిత్రను, వారి త్యాగంతో పాటు, దేశ స్వాతంత్ర ఉద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో, ప్రత్యేక తెలంగాణ తొలి, మలి దశలలో పోరాటం చేసి వారి ప్రాణాలను అర్పించిన ఎందరో మహనీయుల చరిత్రను తెలుసుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలనీ వారన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నాయకులు మంద విక్రమ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ ఒక కులం కోసమో, మతం కోసమో పోరాడలేదని ఆనాడు వెట్టిచాకిరీకి బలవుతున్న ప్రజలను విముక్తి చేయాలనీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాడుతు ప్రజలందరి కోసం పోరాడారని వారు గుర్తు చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులు పాల్గొని మాట్లాడారు.

## వర్ధన్నపేట ఎంఈఓ గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎం శ్రీధర్

**-మర్యాదపూర్వకంగా కలిసిన ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు**



**వర్ధన్నపేట సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో నూతనంగా ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎం శ్రీధర్. వారిని మర్యాదపూర్వకంగా కలిసిన వర్ధన్నపేట మైనార్టీ బాయ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ వాస్కుల రాజు, ఉపాధ్యాయులు శేఖరయ్యా, అదేవిధంగా కట్రాల గ్రామం ఉపాధ్యాయులు, స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ ) ఆధ్వర్యంలో ఎంఈఓ శ్రీధర్ కి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట జోనల్ సెక్రెటరీ శ్రీ జి గుగులోతు సోమన్న పిడి కట్రాల మరియు పిఇటి అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు సెక్రెటరీ రఘువీర్ అదేవిధంగా వర్ధన్నపేట రాయపర్తి పర్వతగిరి మండలాల పిడిలు పీఈటీలు కలసి నూతనంగా ఎంఈఓ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శాలువాతో సత్కరించారు.

# ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

**-సుప్రీం కోర్టుని ధిక్కరించేలా వ్యాఖ్యలు చేసిన నాగరాజుపై చర్యలు తీసుకోవాలి**

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్**



**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పత్రిక ప్రకటన ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నాగరాజును పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీల వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కించపరిచేలా మాట్లాడడం సరికాదని కేవలం మాలల ఓట్లే వేస్తే గెలిచానని బహిర్గంగా పేర్కొనడం వర్ధన్నపేటలో మీరున్న సంఖ్య కేవలం 6000 మాత్రమే అని మాదిగలు 60 వేలమంది మెజార్టీ ఓటర్లు ఉన్న కూడా అవహేళన చేస్తూ మాట్లాడితే నాలిక చిరేస్తామని అయన అన్నారు. ఇప్పటికైన తమ వైఖరి మార్చుకోవాలని స్వతంత్రం వచ్చి రాజ్యాంగంలో అమలైనప్పటి నుండి మాలలు అట్రాసిటీ కేసులు పెట్టలేదని కేవలం ఒక వర్గమే పెడుతుందని మాట్లాడడం సిగ్గుచేటని మాదిగలను కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తక్షణమే ఇలాంటి వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు.

## బోరు మరమ్మతు పనులు చేపట్టాలి.



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :** మంచినీళ్ల చెరువులో ఉన్న బోరు మరమ్మతు పనులు చేపట్టి గ్రామస్తులకు శుద్ధిత నీరు అందించాలని కోరుతూ రాయపర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు.

## రుణమాఫీ సంబరాలు



**చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 26 :** మండలంలోని చల్లగిరిగ గ్రామంలో చేనేత కార్మికుల రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేస్తూ పద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.చేనేత కార్మికుల రుణమాఫీ సందర్భంగా కలిసి సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల అభ్యున్నతి కోసం పాటుపడుతూ అనేక సంక్షేమ పథకాలలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మెరుగు సంపత్ కుమార్ మెరుగు సమ్మయ్య సామల రాజేందర్ శ్రీనివాస్ దుబాసి.నరసయ్య సదయ్య రమేష్ ఊరుగొండ రవి రమేష్ అంకం స్వామి పిన్నిగాని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బండి అదుపుతప్పి వ్యక్తి మృతి



**టేకుమట్లసెప్టెంబర్ 26 ప్రజాజ్యోతిన్యూస్ :** మండలంలోని వెంకట్రావ్ పల్లి(బి) గ్రామంలోపొన్నంమల్లయ్య గౌడ్ (60)తన వ్యవసాయ భూమినుండిఇంటికి వెళుతున్నక్రమంలో బండిఅదుపుతప్పిపడి చనిపోయినాడు.అతనికి భార్యముగ్గురు కొడుకులు,ఒక కూతురు ఉన్నట్లు గ్రామస్తులుతెలిపారు.

# పోలీసు అధికారులు అప్రమత్తతో విధులు నిర్వర్తించాలి





**-నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి**

**-జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**

పోలీసు అధికారులు అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ స్టేషన్లవారీగా నమోదైన కేసులు, దర్యాప్తు జరిగిన విధానం, చార్జ్‌షీట్‌లు దాఖలు, కోర్టులో కేసులు ఏ దశలో ఉన్నాయన్న అంశాలపై ఎస్పీ పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు , ప్రజలను మోసం చేసే వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలని, గంజాయి రవాణా, విక్రయాలపై నిఘా ఉంచాలన్నారు. అలాగే ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ఆవశ్యకత పట్ల పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డీఎస్పీలు, సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-రిటైర్డ్ నిట్ ప్రొఫెసర్**

**-తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ఫోర్త్ జోన్ కోఆర్డినేటర్ కొత్త లక్ష్మారెడ్డి**

**తొర్రూరు, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి ) :**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నిట్ రసాయన శాస్త్ర విభాగపు రిటైర్డ్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి కోరారు. తొర్రూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పర్యావరణ మరియు ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే చుట్టూ ఉన్న మన పరిసరాలు కూడా శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్య సమాజం ఏర్పడుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణపరంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ రేణువులు శరీరంలోకి వెళ్లి క్యాన్సర్ కు దారితీస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వాడకం పెరగడంతో ప్రపంచంలోనే భారత దేశంలో క్యాన్సర్ సంఖ్య ఎక్కువగా పెరుగుతుందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటేనే ముందు తరాలకు మనుగడ ఉంటుదన్నారు. విశ్వాసాలు ఉండవచ్చు కానీ మూఢవిశ్వాసాలు ఉండకూడదన్నారు. జనవిజ్ఞాన వేదిక తరపున మూఢనమ్మకాలపై మహబూబాబాద్ ప్రాంతంలో అనేక చైతన్య కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. మూఢనమ్మకాలతో ప్రజలు భయపడుతున్న ప్రాంతానికి వెళ్లి శాస్త్రీయంగా అక్కడి ప్రజలకు వివరించి చైతన్యం చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మనిషికి గాలి నీరు ఆహారం ఎంత అవసరమో విద్య కూడా అంతే అవసరం అన్నారు. ఈ పాఠశాలలో చదివి ఎంతోమంది ఉన్నతంగా ఎదిగి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. విద్యార్థులు కూడా ఉన్నతంగా చదివి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పిదప విశ్రాంత అటవీశాఖాధికారి పురుషోత్తం మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం ఏ విధంగా ఏర్పడుతుందో వివరించారు. కాలుష్యం వల్ల భూ ఆవరణం, జీవావరణం ఎలా దెబ్బతింటుందో వివరించారు. ప్రతి పాఠశాలలో గ్రీన్ క్లబ్ ,సైన్స్ క్లబ్ ,కంపోస్ట్ గుంత ఉండాలని సూచించారు. రిటైర్డ్ టీచర్ కే .యాదగిరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయదృక్పథాన్ని అలవర్చుకొని పర్యావరణ విధ్వంసం కాకుండా చూడాలని కోరారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ జిల్లా కోఆర్డినేటర్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ లింగంపెల్లి దయానంద్ మాట్లాడుతూ పర్యావరణం, మూఢనమ్మకాలపై నిరంతరం ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి జనం విజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. విజ్ఞానాన్ని పెంచుకొని ,పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కోరారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు జల్లా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ వస్తువుల వల్ల కలిగే నష్టాలపై ప్రదర్శించిన నాటికను తిలకించి విద్యార్థులను అభినందించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ ,డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వీరస్వామి , ఉపాధ్యాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ ప్రజలు బ్రహ్మానందరెడ్డి సైన్స్ ఉపాధ్యాయులు యాకస్వామి, చంద్రమౌళి, వందన, ఎ జ్యోతి, కె జ్యోతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరామర్శ



**చిట్యాల(ప్రజాజ్యోతి )సెప్టెంబర్ 26 :**

మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు అల్లె నాగరాజు వారి తండ్రి అల్లె రాజయ్య ఇటీవల మరణించగా గురువారం వారి కుటుంబాన్ని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్ పాణి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండకుమార్ లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50కేజీల బియ్యం అందజేసి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గోల్కొండ నాగరాజు, బొమ్మ చంద్రకిరణ్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి





**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐడీఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం రాజుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, స్వాతంత్ర్య సమరయోధురాలిగా ఆమె నిలిచారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రస్థానం ఒక శక్తివంతమైన అధ్యాయమని తెలిపారు. ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐలమ్మ త్యాగానికి గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కోటి మహిళా కళాశాలకు ఐలమ్మ పేరును నామకరణం చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మమాట్లాడుతూ ఐలమ్మ నేటి తరాలకు ఆదర్శంగాను, మహిళలకు రోల్ మోడల్ గా నిలిచారని అన్నారు. ఐలమ్మ ఆశయాలను పాటిస్తూ మనందరం ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బలుపు మాటలు తగ్గించుకో కేటీఆర్

**-చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్**
**-పదేళ్ళ కాలంలో పిరాయింపులకు కేటీఆర్ అడ్రస్ గా నిలిచారని విమర్శ**
**-ఇప్పుడు నీతులు చెబుతున్నారని ధ్వజం**
**-కోర్టు పరిధిలో ఉన్న అంశంపై ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్న**



**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి :**
కేటీఆర్ బలుపు మాటలు తగ్గించుకోవాలని చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ హితవు పలికారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో పిరాయింపులకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన కేటీఆర్ ఈరోజు నీతులు చెబుతారా..? అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 60 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను, ఎంపీలను చేర్చుకున్న నువ్వు కూడా ఫిరాయింపుల గురించి మాట్లాడుతావా..? అని నిలదీశారు. నాడు ప్రగతి భవన్ లో ఎమ్మెల్యేలకు గులాబీ కండువా కప్పి చేర్చుకున్నది ఎవరని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి ప్రలోభ పెట్టి, బెదిరించి బీఆర్ఎస్ లో చేర్చుకున్న సన్నాసి ఎవరు..? అని ఆయన ధ్వజమెత్తారు. రోజుకో ఎమ్మెల్యేను చేర్చుకొని..చివరకు విలీనం అంటూ అబద్ధాలు చెప్పినా దగాకొరులని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకు పార్టీలను మింగేసి ఇప్పుడు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అంటూ నంగనాచి కబుర్లు చెబుతున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు కేసీఆర్, కేటీఆర్ ప్రదర్శించిన అతి తెలివిని తెలంగాణ ప్రజలు చూశారన్నారు. రాష్ట్రంలో సిగ్గు, మర్యాద లేని కుటుంబం ఏదైనా ఉందంటే అది కల్వకుంట్ల కుటుంబమేనన్నారు. నాడు ఫిరాయింపులకు పాల్పడి..ఇప్పుడు సుద్దపూసల మాటలు చెబుతున్నారని చురకలంటించారు. అయినా ఫిరాయింపుల అంశం కోర్టు పరిధిలో ఉందని, దాని గురించి కేటీఆర్ ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ప్రజలు తిరస్కరించిన, మీడియాలో నానడం కోసం ఏదో ఒకటి మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ కు నూకలు చెల్లె రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆడిపోసుకోవడమే బీఆర్ఎస్ దొంగల ముఠాకు పనిగా మారిందని విరుచుకుపడ్డారు. ఫిరాయింపులపై బీఆర్ఎస్ చేస్తే సంసారం..ఇతరులు చేస్తే వ్యభిచారమా..? అని ప్రశ్నించారు. వరుసగా ఎన్నికల్లో ఓడిపోయిన బుద్ధి రావడం లేదన్నారు.

# పన్నువసూళ్లపై ఉన్న శ్రద్ధ సమస్యలపై చూపించండి

**-సీపీఎం పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య**



**తొర్రూరు, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి ) :**
ఇంటి పన్నుల వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ వార్డుల సమస్యల పరిష్కరించడంలో కూడా ఉంటే మంచిదని... రెండవ వార్డులోని నాగేశ్వరరావు నగర్ లో రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న వారికి తక్షణమే రోడ్డు మంజూరు చేయించి వారిని ఆదుకోవాలని సిపిఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య డిమాండ్ చేశారు. గురువారం నాగేశ్వరరావు నగర్ కాలనీ ప్రజలతో కలిసి సిపిఎం తొర్రూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మేనేజర్ కట్టస్వామి లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ గత 8 సంవత్సరాలకు ఇండ్ల నిర్మాణాలు చేసుకొని రోడ్డు లేకపోయినా స్థానికులే రోడ్డు వేసుకొని వెళు న్న గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక పక్కనే ఉన్న బీసీ హాస్టల్ మరియు ఇతర స్థలాల నుంచి వచ్చే నీటి వల్ల రోడ్డు కొట్టుకుపోవడం జరుగుతుందని దానివల్ల ఆ బజారుకు వెళ్లాలంటే మరో దారి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మోకాళ్ళ లోతు నీళ్లలో వెళ్లాల్సిన సందర్భాలు దాపురిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పన్నులు వసూలు చేయడంలో చూపించే ప్రత్యేక శ్రద్ధ వార్డు అభివృద్ధిలో కూడా చూపిస్తే బాగుంటుందని అన్నారు. అసలే రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు కంటాయపాలెం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారు కూడా అదే దారి వెంట వచ్చి ఉన్న దారిని సైతం నడవలేకుండా చేస్తున్నారని వెంటనే ఇలాంటి అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇటువైపు ఇసుక ట్రాక్టర్లు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. రెండవ వార్డ్ లోని రాజేశ్వరరావు నగర్ కాలనీ విషయంపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించి సిసి రోడ్డుతో పాటు విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించి మమ్ములను ఆదుకోవాలని అన్నారు. మా బజార్లో కూడా గడ్డి చెత్త పెరిగి పాములు అనేక రకాల విష పురుగులు ఉంటున్నాయని మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపి మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని అన్నారు. వినతి పత్రం తీసుకున్న చైర్మన్ మేనేజర్లు స్పందించి ఆ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని... వచ్చే బడ్జెట్లో సిసి రోడ్డు మంజూరు చేయించే విధంగా ప్రత్యేక చొరవ చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జమ్మల శ్రీనివాస్, పట్టణ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నగేష్, యాకన్న, నాగేశ్వరరావు కాలనీ స్థానికులు వెంకట్ రెడ్డి, మంగీలాల్, రమేష్, దేవేందర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ జెల్ మిత్ర శిక్షణ శిబిరం



**చిట్యాల( ప్రజాజ్యోతి)సెప్టెంబర్ 26 :**
చిట్యాల,టేకుమట్ల మండలాలకు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నల్ జల్ మిత్ర శిబిరాన్నినిర్వహించారు. మంచినీటి మోటార్లు రిపేరు, స్టార్టర్ బాక్స్ రిపేర్ ల పై అవగాహన కల్పిస్తూ మరో నాలుగు రోజులు శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు అనిత, రాము ఎంపీ ఓ సురేష్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం



**టేకుమట్లసెప్టెంబర్ 26 ప్రజాజ్యోతిన్యూస్ :**
మండలంలోనిగర్మిళ్లపల్లిగ్రామంలోఇటీవలఅనారోగ్యంతోమృతిచెందిననేఁనుకుంట్లసారమ్మ,దసారపురాజయ్యలకుఅంబేద్కర్సంక్షేమసంఘంతంఫుననేరెళ్లరామకృష్ణ ఆధ్వర్యంలో ఇరువురికి25కిలోల చొప్పునబియ్యం అందించారు. ఈకార్యక్రమంలోఎలుకటిరాజయ్య,పాలశంకర్తదితరుల ఁపాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంక్ ఆకస్మికంగా తనిఖీ

**-టేస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు**



**వర్ధన్నపేట సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**
వర్ధన్నపేట మున్సిపాలిటీలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) బ్యాంక్ నీ తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. రుణమాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని,అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలిడ్ ఆధార్లుగా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆదార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేల చేయాలని అన్నారు. బంగారం రుణాలు,లోన్ రికవరీ పై దృష్టి సారించాలని బ్యాంక్ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ రాజేష్ ఖన్నా, బ్యాంక్ మేనేజర్ సమత,బ్యాంక్ సిబ్బంది ఉన్నారు...

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికతోముందుకు

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

-ఈ నెల 24న సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసాను.
-ఇచ్చిన ప్రతీ రీప్రజెంటేషన్ పై సానుకూలంగా స్పందించారు.
-త్వరలోనే ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయి.
-నవంబర్ లో సీఎం చేతుల మీదుగా శంకుస్థాపనలు.
-బిఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు.
-శాసనసభా పక్షాలను విలీనం చేసుకున్నప్పుడు గుర్తుకు రాలేదా ప్రజాస్వామ్యం.
-కోర్టులపై, కోర్టు తీర్పులపై గౌరవం ఉంది.
-నా 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటివి చాలా చూశాను.
-ఎన్నికలు రావు... వచ్చినా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది.



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 ( ప్రజాజ్యోతి ) :-**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎజెండా పెట్టుకొని ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు నాపై నమ్మకంతో బ్రహ్మాండమైన మెజారిటీ అందించారాని అన్నారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా ఉంటే అభివృద్ధి, పరిపాలన సజావుగా ఉంటుందనే ఎవరెన్ని విమర్శలు చేసినా, పరోక్షంగా ఓడించాలని చూసినా ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉన్నానని అన్నారు. ఈ నెల 24న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నియోజకవర్గ అభివృద్ధి పై చేర్చినట్లు తెలిపారు. ఇచ్చిన ప్రతీ రీప్రజంటేషన్ పై సానుకూలంగా స్పందించారాని వివరించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం వెనకబడిన నియోజకవర్గంగా, పేద ప్రజలు అధికంగా ఉన్న నియోజకవర్గంగా ఉందని అన్నారు. గత 10ఏళ్లలో నియోజకవర్గంలో రాజకీయ అవినీతి, అక్రమాలు రాజకీయం అంటే పదవులు, పథకాలు అమ్ముకోవడం అనే విధంగా చేశారని, కాని ఇప్పుడు రాజకీయం అంటే సంక్షేమం, ప్రజా సేవ, నీతి నిజాయితీ అనే కొత్త నిర్వచనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే నిజాయితీగా పని చేస్తూ రూపాయి ఆశించకుండా అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. కష్టపడి పని చేసే వారికే పదవులు వస్తాయని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి రావాలంటే 100పడకల అస్పత్రి నిర్మించాలని దానికి నిధులు, ఆర్టీసీ ల్యాండ్ అలాట్ మెంట్ చేయాలని కోరగానే సానుకూలంగా స్పందించిన సీఎం వెంటనే కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేశారాని అన్నారు. రెవిన్యూ డివిజన్ ఏర్పాటు అయింది కాని కార్యాలయాలు లేవని చెప్పగానే సీఎం సానుకూలంగా స్పందించారాని అలాగే ఇంటిగ్రెటెడ్ స్కూల్ ఏర్పాటులో ఘనపూర్ నియోజకవర్గానికి అవకాశం కల్పిస్తానని చెప్పారని వెల్లడించారు. మేజర్ గ్రామ పంచాయతీ అయినా ఘనపూర్ ను మున్సిపాలిటీ గా అప్ గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పినట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తప్పకుండా ఏర్పాటు చేయాలని చెప్పడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. నీటి పారుదల శాఖకు సంబంధించి తెలిపిన పనులన్నింటిని వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. అలాగే నియోజకవర్గంలో 100కోట్లు ఆర్ అండ్ బి రోడ్లకు, మరో 100కోట్లు పంచాయతీ రాజ్ రోడ్లకు కేటాయించాలని కోరినట్లు వివరించారు. చిల్పూర్, వేలేరు మండలాల్లో మండల కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు ఇస్తానాని చెప్పినట్లు తెలిపారు. వీటన్నింటికి త్వరలోనే ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని, నవంబర్ నెలలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఉబిలోకి నెట్టారాని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని శాసనసభా పక్షాలను విలీనం చేసుకున్నప్పుడు ప్రజా స్వామ్యం గుర్తుకు రాలేదా అని మండిపడ్డారు. కోర్టుల పైన గౌరవం ఉందని కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగానే ఉందని తెలిపారు. నా 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటివి చాలా చూశానని అన్నారు. స్థాయిలేని మనుషుల గురించి నేను మాట్లాడానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం



**కేసముద్రం, సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**
మండలంలోని కల్వల గ్రామంలోని 1వ అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అక్షరాభ్యాసం చేపట్టారు. సూపర్వైజర్ ప్రేమ జ్యోతి అధ్యక్షతన నిర్వహించడం సమావేశంలో గ్రామ ప్రత్యేక అధికారి బండారు నరేందర్ మాట్లాడుతూ గర్భిణీలు పోషకాలు కలిగిన ఆహారాన్ని స్వీకరించాలని, మూడు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో లభించే పోషకాలు కలిగిన బాలామృతం తదితర ఆహారాలను అందజేయాలని సూచించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలకు రాగులు, సజ్జలు వంటి పోషకాలతో తయారుచేసిన వంటకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి, ఆర్ బి ఎస్ కే డాక్టర్ శివరాం, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఎన్.ఎం లు అమ్మ కోసం యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి

## -జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్



**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**
జిల్లాలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు అమ్మ కోసం యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలనిజిల్లావైద్యాధికారిడాక్టర్మధుసూదన్ అన్నారు.గురువారం ఐడిఓసికార్యాలయం లోనిడి.ఎం హెచ్.ఓ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ.ఎన్.ఎం లతో సమావేశం నిర్వహించి అమ్మకోసం యాప్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో డి.ఎం హెచ్.ఓ డాక్టరు మధుసూదన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఏఎన్ఎం అమ్మ కోసం ఆప్ ను డౌన్లోడ్ చేసుకొవలని అమ్మకోసం యాప్ ద్వారా హైరిక్స్ గర్భిణీ స్త్రీల మేనేజ్మెంట్ ప్రోటోకాల్స్ తెలియజేయడం జరుగుతుందని ప్రతి 20 రోజులకు ఒకసారి ఈ యాప్ ద్వారా వివరాలు తెలియజేయడం జరుగుతుందని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాధపడుతున్నటువంటి రక్తహీనత, రక్తపోటు (హైపర్ టెన్షన్), డయాబెటిస్, జాండీస్, గర్భిణీ సమయంలో పసకలు, క్షయ వ్యాధి, జ్వరము, హెచ్ఐవి, మెంటల్ హెల్త్, పిండం బరువు పెరగకపోవడం, ఫిట్స్, బ్లీడింగ్ విత్ 20 వీక్స్, మొదలగునటువంటి ప్రమాదకరమైన పరిస్థితుల నుండి గర్భిణీ స్త్రీలను ఎలా రక్షించాలి అనే పద్ధతులను ప్రతి 20 రోజులకు ఒకసారి ఈ యాప్ ద్వారా ఏఎన్ఎం లకు తెలియజేయడం జరుగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో యాప్ ట్రైనింగ్ డాక్టర్ రోహిణి, డాక్టర్ మౌనిక, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :**
మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గురువారం ముల్కనూర్ గ్రామానికి చెందిన అశోక్ మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. చింతలపల్లి గ్రామానికి చెందిన అనూష తో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.ఒక కుమారుడు కుమార్తె కలదు. కొన్ని సంవత్సరాల నుండి మద్యానికి బానిసై తరచు గొడవ పడుతుండేవాడని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ మద్యం మానకపోవడంతో తాను తన అమ్మగారింటికి వెళ్లిపోవడం జరిగిందన్నారు. అయినప్పటికీ అశోక్ మారకుండా నిత్యం మద్యం సేవిస్తూ ఉండేవాడని జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తెలిపారు. మృతుని భార్య గొల్లెన అనుష ఫిర్యాదు చేయగా ముల్కనూర్ ఎస్సై సాయిబాబు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

-హనుమకొండ మాస్టర్ జి డిగ్రీ కళాశాలలో సమావేశం

- విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలి.

- సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్,ఆచార్య గడ్డం భాస్కర్.



**హనుమకొండ జిల్లా కమలాపూర్ సెప్టెంబర్ 26( ప్రజాజ్యోతి ):**

కమలాపూర్ మండల కేంద్రంలోని విద్యావంతులు, విద్యార్థులు,యువకులు,విద్యార్థి నాయకులు, రాజకీయ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశానికి పాల్గొని నేటితరం విద్యార్థులకు కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర, రాజకీయ ప్రస్థానం, ఉద్యమ నేపథ్యం, సామాజిక కార్యక్రమాల అవగాహనపై వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, ఆచార్య గడ్డం భాస్కర్ తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని.ఈ నేల 27 న సాయంత్రం 4 గంటలకు హనుమకొండ జిల్లా కేంద్రంలో మాస్టర్ జి డిగ్రీ కళాశాల ఆరిటోరియంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, ఆచార్య గడ్డం భాస్కర్ తెలిపారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి

-మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ నామకరణం హార్సనీయం

-రజక సంఘం అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్

**బచ్చన్నపేట సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):**

కొడవటూరు రజక సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు



అర్పించారు.అనంతరం రజక సంఘం అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై పోరాడిన ధీశాలి పెత్తందారీ గుండెల్లో గుబులు పుట్టించిన వీరనారి ఐలమ్మ.ఆమె పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికింది.ఎందరికో ప్రేరణగా స్ఫూర్తిగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనలా ఎగిసిపడేలా చేసింది. నేటి సమాజం ఆమె స్ఫూర్తితో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు ఎల్లయ్య ,సిద్ధి లింగం, బాల్ నర్సయ్య, కుమార్, కిషోర్, భానుచందర్ , భాస్కర్, బాల సిద్ధులు, రఘు, అనిల్, శివకుమార్, శ్రీధర్, రాజు, అజయ్ ప్రభాకర్ మరియు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

**తొర్రూరు, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి ) :**



భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వీరనారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు ఆ నాటి పరిస్థితుల్లో అగ్రకులాలను ఎదిరించి భూమి నాది,పండించిన పంట నాది అని పోరాడిన వీరనారి ఐలమ్మ అని చెప్పారు.కౌలుకు తీసుకొని పంట సాగు చేసిన సమయంలో దేశ్‌ముఖ్, పోలీసు పటేళ్లను ఎదురించి ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.ప్రత్యేక రాష్ట్రం కోసం ఏళ్ల తరబడి కొనసాగిన తెలంగాణ పోరా టంలో చాకలి ఐలమ్మ పేరు వినని రోజు, ఉద్యమం లేదన్నారు. తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు.తెలంగాణ పోరాట యోధులను రాష్ట్ర ప్రభుత్వం సమున్నత రీతిలో స్మరించుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కౌన్సిలర్ నర్కుటి గజానంద్, కాంగ్రెస్ మహిళ మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, కందాడి అచ్చిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు గుండాల నరసయ్య, గంజి దేవేందర్ రెడ్డి,రవీంద్ర చారి, బచ్చలి లక్ష్మణ్,దొంగరి శంకర్, బిజ్జాల అనిల్,ఎడ్ల వెంకటరెడ్డి,వెన్నం సోమిరెడ్డి,ఎర్ర వెంకటరెడ్డి,ఎర్ర మల్లారెడ్డి, బొలగాని శ్రీనివాస్,జలగం వెంకన్న,రాజేష్ యాదవ్,ముద్దసాని సురేష్,శీలం హరిత వీరమనేని రమేష్ రావు,చీదిరాల రవి, వెలుగు మహేశ్వరి,జాటోత్‌మొగిలి,రమేష్ నాయక్,ఏనుగంటి రమేష్,ఎనగందుల శ్రీనివాస్,బుచ్చిరాములు,గూడేల్లిరామచంద్రయ్య,గుంజినరసింహులు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరును యధా విధంగా కొనసాగించాలి

- మండల ఆర్యవైశ్య సంఘం డిమాండ్

**పర్వతగిరి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :**



పర్వతగిరి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండల సభ్యులందరూ పొట్టి శ్రీరాములు పేరును మార్చకూడదని తెలియజేస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారంపూర్ణ చందర్ మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములుగా పేరుకు బదులుగా సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని కమ్యూనిస్టు పార్టీ కోరికను పురస్కరించుకొని పేరు మార్పుకు అన్ని రాజకీయ పార్టీల అంగీకరిస్తే పేరు మార్పు చేయగలమని ప్రకటించడాన్ని యావత్ ఆర్యవైశ్యులు గా ఖండిస్తున్నామన్నారు. పేరు మార్చకూడదని ఉద్దేశంతోనే ఈరోజు పర్వతగిరి మండల కేంద్రంలోని చౌరస్తా నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ వెంకటస్వామికి వినతి పత్రాన్ని అందించారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదు దేశం గర్వించదగ్గ నాయకుడు భాషా పవిత్ర రాష్ట్రాల ఏర్పాటుకు ఆంధ్రుడు స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని మహాత్మా గాంధీ ప్రశంసలు అందుకున్నారు హరిజను ఉద్ధరిని తన లక్ష్యంగా స్వీకరించి హరిజనులు కు దేవాలయాల ప్రవేశానికి నిరాహార దీక్ష చేసి సమాజంలో వారి పట్ల వివక్షతను రూపు మాపణకు తీవ్రంగా కృషి చేసిన వారు కావున ఆ మహానేయుని జ్ఞాపకార్థం విశ్వవిద్యాలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాకు వారి పేరు పెట్టుకుని బావి తరాలకు వారి త్యాగాన్ని తెలియజేస్తూ వారికి సముచిత రీతులు గౌరవించుకుంటున్నాము అది అదే విధంగా కొనసాగాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల కార్యదర్శి పుల్లూరు బిక్షపతి, గ్రామ అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్, ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు దారం రాము, దుబ్బ రాజేశ్వర్, దొడ్డ రమేష్, దేసు రాము, విజయ్, పూర్ణచందర్, ఈగ శ్రీనివాస్, దారం వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకటేశ్వర్లు, పాలారపు బుద్ధ ఉపేందర్, లక్ష్మీనరసింహయ్య, చంద శ్రీనివాస్, చంద నరేష్, చీదర సాయి గణేష్, దారం చంద్రశేఖర్, ధర్మిని సంతోష్, వేములపల్లి వేణుగోపాల్, దొడ్డ శ్రీధర్, వేములపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ మంచినీటి పై శిక్షణ శిబిరాలు

**ఐనవోలు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**



హనుమకొండ జిల్లా. ఐనవోలు హసన్పర్తి. మండలాలలోని గ్రామాల్లో. యువకులకు ఐనవోలు మండల ఎంపీడీవో కార్యాలయంలో. మిషన్ భగీరథ మంచినీటి శిక్షణ గ్రామ సహాయకుడిగా. నాలుగు రోజులు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలోనే గురువారం మంచినీటి చేతిపంపుల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో 51 మంది యువకులు పాల్గొని శిక్షణ తీసుకున్నారు. అనంతరం శిక్షణలో భాగంగా యువకులకు పరీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామాంజనేయులు మాట్లాడుతూ... మండలాలలో ఉన్న యువకులు ఈ నైపుణ్యత శిక్షణను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ. ఆర్ రవీందర్ డి ఈ ఈ. ఐనవోలు మండల ఏఈ. కే రవికుమార్ హసన్పర్తి ఏ ఈ ఎ.అనిల్ చేతి పంపు పంప్ మెకానిక్స్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు మరియు నేరాల నియంత్రణ

# కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**-సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**

**-ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి) :**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, దొంగతనాలు నేరాలను కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు. ప్రజా సంక్షేమం మరియు హితం కోసం నేను సైతం అంటూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం మహబూబాబాద్ జిల్లా గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ వారు 1 లక్ష రూపాయలు జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ కి అందించడం జరిగింది. అంతేకాకుండా ఇంకో 50వేల రూపాయలు కూడా త్వరలో పోలీస్ శాఖ కు సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అందిస్తాం అని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని దొంగతనాలు ,నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపారులు ఇలానే ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికిపోలీసులకమూడోనేత్రంగాఉపయోగపడుతుందన్నారు.సి సి కెమెరాల ద్వారా సేకరించిన సాక్ష్యాల ద్వారా నేరస్థుడు పాల్పడిన నేరాన్ని కోర్టు నిరూపించ వచ్చని అన్నారు. ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. సీసీ కెమెరాలను ప్రధాన రోడ్డు మార్గాల్లో ఏర్పాటు చేయడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలపై తగు సమీక్షా జరిపి రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్త లో తీసుకోవచ్చు అన్నారు. జిల్లా ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు లో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సహాయసహకారాలు అందించిన గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు పమ్మి సనాతన చారి, సెక్రటరీ ముల్లంగి మోహన్ రెడ్డి, ట్రెజరీ చందా రవి సభ్యులకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సరవయ్య పాల్గొన్నారు.

## జాతీయస్థాయికి ఎంపికైన డఫోడిల్స్ (సీ.బీ.ఎస్.సీ) పాఠశాల విద్యార్థులు

**-విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్,డీఈఓ**



**నర్సంపేట/ప్రజాజ్యోతి :**

నర్సంపేట: విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభకు పదును పెట్టే కార్యక్రమాన్ని జాతీయ యువజన వైజ్ఞానిక సదస్సు వారు స్వామి వివేకానంద జన్మదినమును పురస్కరించుకొని భారత ప్రభుత్వం వారిచే వరంగల్ జిల్లా లోని ఏ వి వి జూనియర్ కళాశాలలో నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శన జిల్లా స్థాయిలో నిర్వహించబడినటువంటి ప్రదర్శనలో 40 ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. ఇందులో నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సీ..బీ.యస్.సీ పాఠశాల" నుండి సుఫియాన్, కళ్యాణ్ (10వ తరగతి) అనే విద్యార్థుల చేత ప్రదర్శించబడి ఎంపికైన ప్రాజెక్టు" స్ప్రాకెట్ సైడ్ స్టాండ్ రిట్రీవ్ సిస్టమ్ మరియు ఆల్కాహాల్ డిటెక్షన్ ఇగ్నిషన్ లాకింగ్ సిస్టమ్" అనే ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి జిల్లా విద్య శాఖ అధికారి జ్ఞానేశ్వర్ ఎ. ఎమ్. ఓ సృజన్ తేజ ఈ ప్రాజెక్టు తయారీకి ఎంపిక కావడానికి తగు సూచనలు సలహాలు అందించిన పాఠశాల కరస్పాండెంట్ గారైన చింతల నరేందర్ , పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ఆ విద్యార్థులకు గైడ్ టీచర్ గా వ్యవహరించిన సాయి కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్.డి విజయలక్ష్మిలను అభినందించారు.

## కుందూరుపల్లి లో ఘనంగా తీజ్ ఉత్సవాలు

**-హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,సెప్టెంబర్ 26 :**

భూపాల్ పల్లి మున్సిపల్ పరిధిలోని కుందూరుపల్లి లో తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ తీజ్ పండుగ,బంజార,లంబాడీల సంస్కృతి సాంప్రదాయాన్ని చాటి చెప్పే ముఖ్యమైనపండుగ . ఈ పండుగలో లంబాడీ, బంజార సోదర, సోదరీమణులు చాలా ఉత్సాహంతో పాల్గొన్నారు ఇట్టి తీజ్ పండుగ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ, తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుందూరు పల్లి లో ఒక కమ్యూనిటీ హాల్ మరియు సేవాలాల్ దేవాలయం నిర్మాణానికి తన వంతుగా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అప్పం కిషన్, బుర్ర కొమురయ్య గౌడ్ తో పాటుగా స్థానికులు లావుడియా రఘు, బాలు కుల పెద్దలు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్కులు పెన్నులు పంపిణీ



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :**

లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ లయన్ రేవూరి శ్రీదేవి పుట్టినరోజు సందర్భంగా గురువారం కొడకండ్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాకాల యుపిఎస్ పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ పేరం రాము, క్లబ్ అధ్యక్షుడు దామెర రవీందర్, సెక్రటరీ గాజుల రాములు, క్లబ్ సభ్యులు చెన్న ఉపేందర్, రాపోలు సుదర్శన్, సుంకరనేని రామ్ గోపాల్, పసునూరి రాజు, నర్మెట ఉపేందర్, గోధుమల కుమార్, విశ్వనాథుల జ్ఞానేశ్వర చారి, నేతి సోమన్న, మోడపెల్లి సోమన్న, వల్లపు రెడ్డి సుధీర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందే సుధాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలోని పిహెచ్సి లో శుభ్రత పరిశుభ్రత



**గూడూరు26. సెప్టెంబరు (ప్రజా జ్యోతి) :**

మండలంలో 29 గ్రామ పంచాయతీలకు అయోధ్యపురం పీ హెచ్ సి లో డా. యమున ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది వారికి శుభ్రత పరి శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఒక్కరూ మాస్క్, గ్లౌజ్, షూస్,తప్పని సరిగా ధరించాలని చెబుతూ అలాగే సిబ్బందికి జాగ్రత్తగా ఉండాలని ప్రతి రోగికి షుగర్,బీపీ,బ్లడ్ టెస్టింగ్ పరీక్ష చెయ్యడం ఉచితంగా మందులు పంపిణీ చేసి చికిత్స అందించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఎంపిడిఓ వీరస్వామి,డాక్టర్ దేవేందర్,ప్రతిభ,నరేష్ కుమార్ ,హెచ్ ఈ ఓ లోక్యా, హెచ్ ఎస్ గణేష్ ,ఎం ఎల్ హెచ్ పీ గోపి, రాజ్కుమార్ విశాల్, ప్రశాంత్ ,ఏ ఎన్ ఎం ఆశాలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం

**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ మాస కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని రామవరం గ్రామపంచాయతీ వారిగా నిర్వహించడం జరిగింది. అలాగే వీహెచ్ఎన్ డి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ పిల్లలకు ఎస్ఏఎం, ఎంఏఎం నిర్వహించి పిల్లలకు బరువు, ఎత్తు కొలతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ, డాక్టర్ స్నేహలత, వైద్య సిబ్బంది, అంగన్వాడీలు మంగా, అమరావతి, రజిత, రేణుక ఆయాలు, గర్భిణీలు పిల్లలు, బాలింతలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 129 జయంతి

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :**

ఘనంగా చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు మండలంలోని ముల్కనూర్లో నిర్వహించారు. గురువారం మండల్ లోని ముల్కనూర్ అంబెడ్కర్ కూడలి వద్ద చాకలి ఐలమ్మ 129వ జయంతి పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ భీమదేరుపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ 129 జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని నివాళు లర్పించి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీ నియోజకవర్గం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ వీరనారి తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పోరాడిన మొట్టమొదటి మహిళా చాకలి ఐలమ్మ ఆమె యొక్క ధైర్యం పోరాటం తిరుగుబాటు ఎందరో మహిళలకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్



నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ, మండల సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఆదర్ శ్రీనివాస్, కండె రమేష్, మాజీ సర్పంచ్ వంగర దళిత సంఘ నాయకులు కండే సంజీవ్, అధ్యక్షులు నక్క సునీల్ మాదిగ ,గజ్జల్లా రాజయ్య, గుల్లే న కుమార్ ,ఎమ్మార్పీఎస్ కాదాస్ ప్రవీణ్ , కొమ్ముల రవీందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

నగరంలోని ఖిలా వరంగల్ తూర్పు కోట హనుమాన్ సెంటర్ లో వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ 37వ డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం పండ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో తెగువతో భూమి కోసం, బుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, బానిసత్వంకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆమె పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకం అని అన్నారు. నేడు ఆమెకు ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించడం ఐలమ్మకు గణమైన నివాళ్ళు అని, కింది కులంలో పుట్టి తెగువతో పోరాడిన ఐలమ్మ జీవితం మహిళాలోకానికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్




పార్టీ ముఖ్య నాయకులు బెదద వీరన్న, సంగరాబోయిన చందర్, బోలుగోడ్డు శ్రీనివాస్, అల్లం కేశవరాజ్, బంగారి శ్రీను, లత, మంజుల, కుమార్, సారంగపాణి, బిక్షపతి, వంశీ, కుమార్, రాజు, దేవేందర్, శ్రీనివాస్, కృష్ణ, కిషోర్,రాజమల్లు, శివాజీ, ప్రవీణ్, విజయ్, మధు లతో పాటు కార్యకర్తలు, వివిధ విభాగాల బాధ్యులు, కొండా అభిమానులు, స్థానిక రజక సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు గుగ్గిళ్ల శ్రీధర్ పుట్టిన రోజు వేడుకలు

**జనగామ జిల్లా సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి ):-**

జనగామ లో అమ్మ ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వచించారు జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కంటెస్టెంట్ చేసిన గుగ్గిళ్ల శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా వారి తమ్ముడు అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యుడు సల్ల మహేష్ స్థానిక జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసరమడ్లలోని అతిధి గురుకుల్ చిన్న పిల్లల అశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారి అన్నయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సంధర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు శాడ ఆశీష్ కరుణ్ మాట్లాడుతూ సమాజంలో ఎవరు కూడ తమ పుట్టినరోజు వేడుకలను అంగు ఆరుబాటులకు పోకుండా వృధా ఖర్చు చేయకుండా పది మంది ఆకలి తీర్చి జన్మదిన వేడుకలు జరుపుకోవానీ సమాజంలో నలుగురికీ ఉపయోగకరమైన సేవలు



అందించాలని అని తెలియజేస్తూ అదేవిదంగా పుట్టినరోజు జరుపుకుంటున్న శ్రీధర్ అన్నయ్యకు అమ్మ ఫౌండేషన్ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సల్ల మహేష్ వారి బృందానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థపాక అధ్యక్షుడు మంతెన మణి కుమారు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ గారు,టీమ్ సభ్యులు శాడ ఆశీష్ కరుణ్(బబ్లు),మద్దెల కార్తీక్,యాకుబ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోషణ మహోత్సవాలు



**ఇనుగుర్తి సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఇనుగుర్తి సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ దుర్గ ఆధ్వర్యంలో గురువారం 7వ జాతీయ పోషణ మహొత్సవాలు ఘనంగా నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు,బాలింతలు మరియు మాతృ మూర్తులతో ఆహార ప్రదర్శన అనే కార్యక్రమాన్ని నిర్వచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శిరీష హాజరు అయ్యారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు,చిన్నపిల్లలకు అన్న ప్రాసన్న,బడి ఈడు పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉదయశ్రీ,మెడికల్ ఆఫీసర్ సురేష్,హెచ్ఓ బిక్షపతి,ఏఎన్ఎం అల్లిక, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,గర్భిణీ స్త్రీలు,బాలింతలు,తల్లులు పాల్గొన్నారు.

# గడిల వ్యవస్థపై గలమెత్తి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



**శాయంపేట సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :**

గడిల వ్యవస్థ పై గలమెత్తి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం ఐలమ్మ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ అందరికీ ఆదర్శమని బహుజన అత్మ గౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకొని. అవినీతి అన్యాయంపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, మారపెల్లి వరదరాజు, రాజేందర్, మార్కండేయ, బాసాని రవి, చిరంజీవి, రాజయ్య, భిక్షపతి, వెంకటరమణ, వీరన్న, తిరుపతి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 129వజయంతి

దేవరకొండ.మల్లేష్



**బచ్చన్నపేట సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కార్యవర్గ సభ్యులు దేవరకొండ. మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 129 జయంతి ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె సేవను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కార్యవర్గ సభ్యులు దేవరకొండ మల్లేష్ మాట్లాడుతూ. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలోగుడ్ల మనోహర్, ఆల్వాల సిద్ధులు, రాగిచెట్టి కిషన్, మన్నేపల్లి భూమయ్య, యాదగిరి, రాగిశెట్టి లక్ష్మణ్, బావుండ్ల పెళ్లి చంద్రం, కర్రే యాదగిరి, సిద్ధయ్య, వెంకటయ్య, సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**పర్వతగిరి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మండలంలోని జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నైజాం సైన్యాన్ని ఎదిరించి విముక్తి కోసం ఉద్యమించిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.

## గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు హెల్త్ క్యాంపు నిర్వహణ

**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :**



స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ( సఫాయి మిత్రాస్) మల్టీపర్పస్ వర్కర్లకు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు హెల్త్ క్యాంపు ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ హరికృష్ణ, సి హెచ్ ఓ దయాకర్, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోరాట శక్తికి ప్రతీక ఐలమ్మ

**-జి.జే.సి లో ఘనంగా ఐలమ్మ జయంతి ఉత్సవాలు**
**-కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి**



**జనగామ జిల్లా సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి ):-**
జనగామ జిల్లా.గురువారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మకంచ జనగామ నందు కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అన్యాయంను ఎదిరించడం వీరుల లక్షణం ఇట్లాంటి వీరవనితల్లో చిట్యాల ఐలమ్మ ఒకరు, భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం, తెలంగాణ సాయుధ పోరులో పాల్గొని తెలంగాణ వీరత్వం, పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన మహిళా పోరాట శక్తి కి ప్రతీక వీరనారి ఐలమ్మ. " బట్టలుతికి బ్రతికే పో " అని హేళన చేసిన దొరలతో బరిగేసి కొట్లాటకు దిగింది. "బాంచన్ కాల్మొక్త " అన్న ప్రజలతో బందుకి చేత పట్టించింది. కమ్యూనిస్టుల సహాయంతో ఎర్రజెండాలను చేపట్టి నిజాం ప్రభుత్వాన్ని, దొరలను గడగడలాడించింది. తెలంగాణ సాయుధ పోరాటం తర్వాత లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడంలో ముఖ్యపాత్ర వహించింది.అలాంటి వీరవనిత కు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి కోఠి మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం హర్షనీయం అన్నారు. ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం మనం మన ఆత్మగౌరవానికి మరియు ఐలమ్మ ఇచ్చే ఘన నివాళులు గా చెప్పుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అఫ్జల్, శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ వరుదిని,శ్రీనివాస్, గణేష్, రజిత,తిరుమలేష్, ముక్తాదిర్,మరిపెల్ల రవిప్రసాద్,సమ్మయ్య,శంకర్, జ్యోతి, మధు మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం



**- మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
**- కమిషనర్ తో కలిసి హెల్త్ క్యాంప్ ప్రారంభించిన మేయర్, ఎమ్మెల్యే**
**- క్యాన్సర్ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**
పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలు తెలిపారు. స్వచ్ఛతా హి సేవా-2024 కార్యక్రమంలో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో పారిశుధ్య సిబ్బంది, సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్ లకు బల్దియా ప్రధాన కార్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరం(హెల్త్ క్యాంప్)ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్ లకు వైద్య పరీక్షలు చేయడం జరిగింది. ఎమ్మెల్యే, మేయర్, కమీషనర్ ల చేతుల మీదుగా పారిశుధ్య సిబ్బందికి, హెల్త్ కార్డ్ లు, హెల్త్ పిపిఈ కిట్ లను అందజేశారు. డాక్టర్లు కార్మికులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బల్దియాలో అధికంగా మహిళ కార్మికులు ఉన్నారని, హెల్త్ క్యాంపులో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్, పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని, సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి ప్రతిమ హాస్పిటల్ వారి సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగులతో పాటు వారి కుటుంబసభ్యులు కుడా ఆరోగ్యంగా ఉండాలన్నదే బల్దియా ప్రధాన ఉద్దేశ్యం అని, ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ఉన్నపుడు మాత్రమే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ కార్పొరేషన్ లో పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బందికి మాస్టర్ చెకప్ కోసం ఆరోగ్య కార్డులు అందజేయాలని ప్రతిమ హాస్పిటల్ వారిని కోరడం జరిగిందని, హాస్పిటల్ యాజమాన్యం డిస్కౌంట్ ద్వారా మున్సిపల్ సిబ్బందికి కార్డులను అందజేస్తే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. శానిటేషన్ సిబ్బందికి కార్పొరేషన్ ద్వారా హెల్త్, సానిటేషన్ కిట్లను అందజేయడం జరుగుతున్నదని, క్షేత్ర స్థాయిలో సేవలు అందించే సిబ్బందికి క్రమం తప్పకుండా పరీక్షలు అవసరం అని తెలిపారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో మహిళ కార్మికులదే సింహభాగం అని, వారి ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా క్యాన్సర్ పరీక్షల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, డయాగ్నోసిస్ తో పాటు మందులు కూడా అందజేయడం జరుగుతుందని, ఆరోగ్య శ్రీ ద్వారా అందించాల్సిన వైద్య సౌకర్యాలు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిహెచ్ఓ రమేష్, టిపిఓ రాజేష్ గౌడ్, డిఎఫ్ఓ శంకర్ లింగం, బయలజిస్ట్ మాధవ రెడ్డి, ప్రతిమ ఆసుపత్రి డైరెక్టర్లు డా.అవినాష్ తిప్పని, డా.రాహుల్ నారాయణ్, క్లినికల్ ఆంకాలజిస్ట్ డా.సుచిత్ర తిప్పని, హెడ్ నెక్ సర్జరీ ఆంకాలజిస్ట్ డా.అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడిన ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలి

**-ఎమ్మార్పీఎస్ నాయకులు బీర్రు మహేందర్**

**వర్ధన్నపేట, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో మందకృష్ణ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ వారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బీర్రు మహేందర్ మాట్లాడుతూ... వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాలల ఉద్యోగుల సమావేశంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా గురువారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి తరపున ఖండించడం జరిగిందని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో మాలల ఓట్లు 99.9% మాకు ఓట్లేశారు. మాదిగల ఓట్లు చీలిపోయి ఓట్లు వేయకుండా పోయారని స్వయంగా ఆయన మాట్లాడిన సందర్భమే గుర్తు చేస్తున్నామన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మీరు తెలుసుకోండి ఈ నియోజకవర్గంలో మాలలు 6 వేల ఓట్లు ఉంటాయి. మాదిగల ఓట్లు 60 వేల ఓట్లు ఉన్నాయి. ఈ రోజున 6 వేల ఓట్లు ఉన్న మాలలు ఓట్లు వేస్తే గెలవలేదని సూటిగా చెప్పగలుగుతున్నాము. మాదిగలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న వర్ధన్నపేటలో అందరూ ఏకమై ముక్తకంఠంతో ఓట్లు వేసి గెలిపించిన సందర్భంగా గుర్తు చేస్తున్నామన్నారు. ఒడ్డు దాటే దాకా ఓడ మల్లయ్య, ఒడ్డు దాటినాక బోడ మల్లయ్య, అన్న విధంగా సమెత ప్రకారము మీ ప్రవర్తన ఉందని గుర్తు చేస్తున్నామన్నారు. కాబట్టి మాదిగల ఓట్లు వేసుకుని ఎన్నికల ముందు మాదిగల ఓట్లు రావాలని మౌనంగా ఉండి ఎన్నికలలో గెలిచిన తర్వాత మాదిగల ఓట్ల ద్వారా గెలవలేదని మాట్లాడడం. హాస్యాస్పదంగా ఉందని మీరు కె ఆర్ నాగరాజు కాదు. కేడి నాగరాజు అని అన్నారు . అబద్ధపు మాటలు మాట్లాడే ఎమ్మెల్యే అన్ని కులాలను అన్ని మతాలని అన్ని వర్గాలని సమచిత స్థానంలో సామాజిక బాధ్యతగా వ్యవహరించాల్సిన వ్యక్తి అహంకారంతో మాట్లాడడం ఎంత దుర్మార్గమైన అంశము అందరు గుర్తిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే మీరు



మరోసారి ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మార్పీఎస్ తరపున నిరసన చేసి తెలుపుతున్నామన్నారు. నిజముగా మాలల ఓట్ల ద్వారానే గెలిచినట్లయితే తక్షణమే వర్ధన్నపేట నియోజకవర్గం లో రాజీనామా చేసి మళ్లీ ఎలక్షన్లలోకి వస్తే మిమ్మల్ని మాలల ఓట్లు గెలిపిస్తాయా మాదిగల ఓట్లు గెలిపిస్తాయా? ఎలక్షన్లలో మా సత్తా చూపిస్తామన్నారు. ఏ బి సి డి వర్గీకరణ విషయంలో ఉద్యమాలు చేస్తూ మందకృష్ణ మాదిగ సుప్రీంకోర్టులో విజయం సాధిస్తే ఆ విజయాన్ని వక్రీకరిస్తూ మాలల మధ్య మాదిగల మధ్య చిచ్చుపెట్టే బేదాభిప్రాయాలు మాట్లాడుతూ .రెచ్చగొడుతూ కులాల మధ్య చిచ్చు రేపుతున్న మీరు ఒక ఎమ్మెల్యే స్థాయిని మర్చిపోయి మాట్లాడడం సమంజసం కాదని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసాని గోపాల్ మాదిగ,ఎం ఎస్ పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి, గోలి సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ధర్మయ్య మాదిగ,ఎంఎస్పి జిల్లా కార్యదర్శి,బీర్రు గోపాల్ మాదిగ, ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీర్రు బిక్షపతి మాదిగ,ఎం ఎస్ పి వర్ధన్నపేట మండల నాయకులు, గోలి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :**

మండలంలోని హైస్కూల్ చౌరస్తా దగ్గర చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు దూదిగాని నాగరాజు, తాడూరి రాములు మాట్లాడుతూ కోఠిలో వున్న మహిళా యూనివర్సిటీకి ప్రభుత్వం వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం మరియు జయంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, మహనీయులు మరియు ఉద్యమ కారులు పుట్టిన జిల్లాలు ములుగు సమ్మక్క సారక్క జిల్లాగా, భూపాలపల్లి జయశంకర్ జిల్లాగా, ఆసిఫాబాద్ కొమురం భీమ్ జిల్లాగా ఏవిధంగా అయితే పెట్టారో జనగామకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని అదేవిధంగా తరతరాలుగా రజకులు వివక్షకు లోనవుతు న్నారని, రజకుల దామాషా పరంగా రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, రజకులకు ఆర్థిక వనరులు చేకూరేలా చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి పింఛన్



కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రతీ మండలంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాజుల గురువయ్య, కొండ్రాతి ఉపేందర్, రెడ్డిరాజుల సోమరాములు, దూదిగాని సోమేష్, బోనగిరి రాకేష్, సర్మెట యాదగిరి, రాపాక ఎల్లమ్మ, తాడూరి ఉప్పలక్ష్మి, రెడ్డిరాజుల ఎల్లమ్మ, దూదిగాని ఉపేంద్ర, మహమూద తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను అభినందించిన టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ

**- యువ టూరిజం క్లబ్ ల ఏర్పాటులో జిల్లాకు 2వ స్థానం**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**



వరంగల్ జిల్లాలోరాష్ట్రంలోనే రెండవ అత్యధిక యువ టూరిజం క్లబ్ లనుఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను రాష్ట్ర పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఏ. వాణి ప్రసాద్ అభినందిస్తూ సెప్టెంబర్ 27వ తేదీన రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో జరిగే ప్రపంచ పర్యాటక దినోత్సవ 2024 ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానించారు. దేశ యువతలో టూరిజం సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెంచాలని ఉద్దేశంతో కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ క్లబ్ లను ఏర్పాటు చేయాలని రాష్ట్రాలకు సూచించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు యువ టూరిజం క్లబ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశించడం జరిగింది. అందులో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సంబంధిత అధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేయడం వల్ల రాష్ట్రంలోనే వరంగల్ జిల్లా అత్యధికంగా యువ టూరిజం క్లబ్ ల ఏర్పాటులో 2వ స్థానం కైవసం చేసుకుంది.

# ఇనుగుర్తి టు నెక్కొండ

**- ద్విచక్ర వాహనం పై బియ్యం రవాణా**
**- ద్విచక్ర వాహనాల వెనుక ఓ బడా వ్యాపారి హస్తం**
**- చోద్యం చూస్తున్న అధికారులు**

**ఇనుగుర్తి సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):**



మండలంలో రేషన్ బియ్యం దందా రోజు రోజుకు పెరుగిపోతుంది.ప్రతి గ్రామంలో తెల్లరి లేవగానే లూన బండ్లతో గ్రామాలలో,తండాలలో తిరుగుతు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి తిరిగి ఆ రేషన్ బియ్యాన్ని బడా వ్యాపారికి అప్పగిస్తారు.బండ్లపై ఏకంగా 2నుంచి మూడు క్వింటాల బియ్యాన్ని తరలిస్తారు.ఇలా తరలించిన బియ్యాన్ని పోగు చేసి భారీ వాహనాలలో ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ అక్రమ సంపాదనకు బరి తెగించారు.మొత్తానికి ద్విచక్ర వాహనం టు లారీల వ్యాపారం సాగుతుంది.ఇదంత జరుగుతున్న అధికారులలో కదిలిక ఎందుకు రావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.ఇప్పటికైన అధికారులు స్పందించి ద్విచక్ర వాహనాలపై రేషన్ బియ్యం తరిచే వారిని చెక్ పెడతారో లేదో వేచి చుద్దాం.

# ఘనంగా చాకలి ఐలమ్మ 129 వ జయంతి కార్యక్రమం



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :**

చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా బుధవారం మండలంలోని వివిధ కార్యాలయాలు, సంస్థలలో ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పరవస్తు శేషాద్రి సూరి ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బొడ్రాయి చౌరస్తా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## “వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి.”

**హనుమకొండ జిల్లా కమలాపూర్ సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):**

కమలాపూర్ మండల కేంద్రంలో రజక సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సబ్బండ వర్గాల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల గురించి కొట్లాడిన వీరవనిత గురించి కొడపాక రవీందర్ రజక సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పోరాడిన వీరనారి పెత్తందారీ గుండెల్లో గుబులు పుట్టించిన ఐలమ్మ.ఆమె పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిందని . మన గడ్డపై జరిగే పోరాటాలకు చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిగా నిలిచి తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేశాయని కొడపాక రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైనాల సాంబయ్య, ఆవునూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి.



**ఆత్మకూర్, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి :**
ఆత్మకూర్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి మండల రజక సంఘం అధ్యక్షులు పరికిరాల వాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. భూమి కొరకు భుక్తి కొరకు పేద ప్రజల విముక్తి కొరకు పాటుపడినటు వంటి చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ బూర రాజేందర్, జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, బరుపట్ల కిరీటి, పెరుమాండ్ల శ్రీనివాస్, చిమ్మని దేవరాజు, పొదిలా సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నూతన గ్రామ కార్యదర్శి నరిగ ఓదేష్ ఏకగ్రీవంగా ఎన్నిక



**డోర్నకల్ సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) :**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల గ్రామంలో సిపిఎం పార్టీ 12వ మహాసభ కార్యక్రమంలో డోర్నకల్ మండల కార్యదర్శి ఉప్పరపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నరిగ ఓదేష్ ని గ్రామ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికచేశారు. ఈ సందర్భంగా ఓదేష్ మాట్లాడుతూ గ్రామంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తానన్నారు.గ్రామ కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. గ్రామ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సిపిఎం పార్టీ కార్యకర్తలకు గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ముగిసిన మండల స్థాయి క్రీడోత్సవాలు..

**-జిల్లా స్థాయికి ఎంపికైన ఎస్ఆర్ స్కూల్ విద్యార్థులు..**

**పరకాల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి) :**
పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి రమాదేవి అధ్యక్షతన మండలంలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగింది.బుధ వారం.గురువారం. రెండు రోజులు కోకో.కబడ్డీ.వాలీబాల్.క్రీడలు విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించారు.రెండు రోజులు క్రీడలు ఆడిన పలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు గెలుపొంది ప్రతిభను చాటుకున్నారు. క్రీడలలో పరకాల ఎస్సార్ స్కూల్ విద్యార్థులు క్రీడలలో గెలుపొంది జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. అని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.పలు క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో క్రీడలలో పాల్గొని గెలుపొందిన విజేతలు రాష్ట్రస్థాయికి వెళ్లడం



జరుగుతుందని తెలిపారు.మండల స్థాయి క్రీడోత్సవాలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులు మరియు వారి వారి పాఠశాల ఉపాధ్యాయ బృందం తోటి మిత్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు



**- ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**

**- ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి**

**- పూల మాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్,(ప్రజా జ్యోతి):**
భూమి కోసం..భుక్తి కోసం.. బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన పోరాటంలో నిప్పుకణికగా నిలిచి ఆడది అబల కాదు సబల అని నిరూపించిన వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 129వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ గారని అన్నారు. దొరల దాష్టీకానికి ఎదురుతిరిగి తన పంట గింజలు రక్షించడమే కాకుండా,నాటి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఎందరికో స్ఫూర్తిగా నిలిచి,తెలంగాణ సాయుధ పోరాటంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు.ఐలమ్మ తెగువ,పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయన్నారు. తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని,త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని ప్రతీ ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి రవీందర్ రెడ్డి,ములుగు జిల్లా రజక సంఘం జిల్లా నాయకులు నేరెళ్ల శంకర్ ములుగు మండల రజక సంఘం అధ్యక్షుడు ఎన్నెల మహేందర్,ములుగు పట్టణ అధ్యక్షుడు పరికరాల రవి, సమన్వయ కమిటి సభ్యుడు నగరపు రమేష్, జి.లక్ష్మణ్,పావురాల బిక్షపతి,మొగుళ్ల భద్రయ్య, సంగ రంజిత్,గూడెల్లి ఓదేలు,కొమ్మరాజు వెంకన్న, కత్తెరపల్లి సంపత్,కొత్తపెల్లి దయాకర్,వడ్డెపల్లి సారంగ పాణి,సదానందం,రాయకంటి కుమారస్వామి,ములుగు మండల రజక సంఘం మహిళ అధ్యక్షురాలు బండి అరుణ,కాసర్ల రాజమ్మ, గొల్లపల్లి రామ,పయనాల రాజేశ్వరి,ఉద్యోగుల సంఘం నాయకులు గుల్లగట్టు సంజీవ,గంపల శివ,గోవిందరావుపేట మండల రజక నాయకుడు అకినేపల్లి రమేష్,బిసి సంఘం నాయకులు, సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

